ప్రజాశక్తి
శుక్రవారం 27 జనవరి 2023
5
పార్వతీపురం మన్యం

కోటదుర్గమ్మను దర్శించుకున్న ప్రణాళిక శాఖ డిడి

పాలకొండ: పట్టణంలోని కోటదుర్గమ్మ వారి ఆలయాన్ని ప్రణాళిక శాఖ డిప్యూటీ డైరెక్టర్ పి.శ్రీనివాసరావు గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది అతిధి మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీప్రసాద్‌శర్మ ప్రత్యేక పూజలు జరిపి ఆలయ విశిష్టతను వివరించారు. ఈయన వెంట విశ్రాంత కమిషనర్ లిల్లీపుష్పనాథం, డిఐఎస్ఒ రాజులమ్మ, విఆర్ఒలు బలివాడ శ్రీనివాసరావు, పాలవలస రమేష్, పాలకొండ, రేగిడి ఎఎస్ఒలు ఉన్నారు.

కోట దుర్గమ్మను దర్శించుకుంటున్న ప్రణాళికశాఖ డిడి

సర్వతోముఖాభివృద్ధే ధ్యేయం

గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ నిశాంత్‌కుమార్

జాతీయ పతాకానికి వందనం చేస్తున్న చేస్తున్న కలెక్టర్

సభలో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్ కుమార్

ప్రజాశక్తి-పార్వతీపురంరూరల్,టౌన్

జిల్లా ఏర్పడి ఏడాది పూర్తికానప్పటికీ అన్ని రంగాల్లోనూ జిల్లా ముందు ఉండేలా పరిపాలన కొనసాగుతుందని, అందుకు ప్రజాప్రతినిధులు, జిల్లాయంత్రాంగం, పోలీసులు, స్వచ్ఛంధ సంస్థలు, జిల్లా పౌరులతో పాటు మీడియా ప్రతినిధులు ఇస్తున్న సహకారం మరవలేనిదని కలెక్టర్ నిశాంత్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన జాతీయ పతాకావిష్కరణ చేసి, జిల్లా ఏర్పడిన తర్వాత గణతంత్ర దినోత్సవాల్లో పాల్గొని, జెండా ఎగురవేసిన తొలి జిల్లా కలెక్టర్‌గా చరిత్రలో నిలిచిపోయారు. అనంతరం పోలీసు శాఖకు సంబంధించి వివిధ విభాగాలు నిర్వహించిన కవాతు తిలకించిన అనంతరం వారి నుంచి గౌరవవందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సంధర్భంగా జరుపుకుంటున్న ఈ వేడుక దేశంలో ప్రతి ఒక్కరూ పొందుతున్న సమాన హక్కులకు చిహ్నంగా నిలుస్తుందని అన్నారు. దీనికి కారణమైన జాతీయ నాయకులు సమున్నత భావాలతో చేసిన కృషిని ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలన్నారు. కొత్తగా ఏర్పడిన పార్వతీపురం మన్యం జిల్లాను అభివృద్ధిలో ఉన్నత స్థానానికి చేరుకునేందుకు ప్రతి ఒక్కరూ కష్టించి పనిచేయాల్సిన అవసరాన్ని అందరూ గుర్తించాలన్నారు. జిల్లా రైతులు పండించిన పంటను కొనుగోలు చేసి వారి మన్ననలు పొందామని అన్నారు. 188 రైతు భరోసా కేంద్రాల ద్వారా 1.91లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి గానూ ఇప్పటివరకూ 33,496మంది రైతుల ద్వారా 1.85లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి, రూ.305 కోట్లు వారి ఖాతాలో జమ చేశామన్నారు. ఈ ఏడాది ఖరీఫ్, రబీ సీజన్‌లకు గానూ 26,213 క్వింటాళ్ల విత్తనాలు రైతులకు సరఫరా చేశామని, రైతులు ఉద్యాన పంటలతో పాటు పాడి పశువుల అభివృద్ధి చేసుకుని ఆదాయం పెంచుకునేందుకు వివిధరకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నామని అన్నారు. సాగునీటికి ఇబ్బందుల్లేకుండా నాలుగు మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులను రూ.154 కోట్లతో అధునీకరణ పనులు చేపట్టామని తెలిపారు. అలాగే రూ.421 కోట్లతో 2915 చిన్ననీటి తరహా పనులను అభివృద్ధికి ప్రతిపాదనలు సమర్పించామని తెలిపారు. జిల్లా కీలకమైన విద్యారంగాన్ని అభివృద్ధి చేయడానికి ఈ ఏడాది 8వతరగతి విద్యార్థులకు రూ.35కోట్లు విలువ చేసే 10973 ట్యాబ్‌లను పంపిణీ చేయడంతో పాటు మంచిపోషకాలు కలిగిన ఆహారాన్ని జగనన్నగోరుముద్ద ద్వారా అందిస్తున్నా మని తెలిపారు. జగనన్న అమ్మఒడి పథకం ద్వారా 86,409 విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి రూ.130 కోట్లు జమచేశామని, నాడు-నేడు పనుల ద్వారా 545 పాఠశాలలు, 14జూనియర్ కళాశాలలో రూ.156కోట్లతో చేపట్టిన పనులు వివిధ దశల్లో ఉన్నాయని అన్నారు. వైద్యసేవలు విస్తృతపర్చడం ద్వారా జిల్లాలో మేలైన వైద్యసేవలు అందుతున్నాయని తెలిపారు. గ్రామస్థాయిలో 281 వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌లు ద్వారా ఫామిలీ ఫిజిషియన్ అనే కార్యక్రమం కింద 14రకాల వైద పరీక్షలు, 68రకాల మందులు అందచేస్తూ ఇప్పటికీ 49146 మందికి ఒపి సేవలు అందించామని తెలిపారు.

జిల్లాకు రూ.600కోట్లతో వైద్యకళాశాల మంజూరు, రూ.99కోట్లతో సీతంపేటలో మల్టీస్పెషాలిటీ ఏర్పాటు, పార్వతీపురంలో రూ.19కోట్లతో తల్లీపిల్లల సంరక్షణ కేంద్రం, జిల్లా అసుపత్రి అప్‌గ్రేడేషన్ ద్వారా ఎనలేని వైద్యసేలు మున్ముందు అందనున్నాయని అన్నారు. జిల్లాలో 2,21,474 గృహాలకు సురక్షిత తాగునీరు అందించే లక్ష్యంతో జలజీవన్ మిషన్ ద్వారా రూ.495 కోట్లతో 2810 పనులు మంజూరు కాగా, ప్రస్తుతం 1,26,940 ఇళ్లకు కొళాయిల ద్వారా నీటిసరఫరా జరుగుతుందని అన్నారు. పార్వతీపురం, సాలూరు, పాలకొండ మున్సిపాలిటీల్లో రూ.190కోట్లతో రక్షితమంచినీటిని అందించేందుకు పనులు మంజూరయ్యాయని తెలిపారు. పేదలందరీ ఇళ్ల కల్పించాలనే ప్రభుత్వం లక్ష్యానికి అనుగుణంగా జిల్లా 309 జగనన్న కాలనీలు, 24740 మంజూరు కాగా, ఇప్పటి వరకూ 7487 ఇళ్ల పూర్తయ్యాయని తెలిపారు. మిగతావి వివిధ దశల్లో ఉండగా, ఆయా కాలనీల్లో రూ.17కోట్లతో మౌలికసదుపాయాల కల్పన జరుగుతుందన్నారు. ఉపాధిహామీ చట్టం ద్వారా ఇప్పటికే 4.84 లక్షలు జాబ్‌కార్డులు జారీచేయగా, ఈ ఏడాది 2.87లక్ష మంది వేతనదారులకు 81.17లక్షల పనిదినాలు కల్పించామని, రాబోయే ఏడాది కోటి పనిదినాలు కల్పన లక్ష్యంగా నిర్ణయించామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీబిసి, మైనారిటీ మహిళలు, తదితర వర్గాల సంక్షేమానికి వైఎస్సార్ పింఛన్, ఆసరా, చేయూత, సున్నావడ్డీ, కాపునేస్తం, ఇబిసి నేస్తం, తదితర పథకాల ద్వారా 4.50లక్షల మందికి లబ్ది చేకూరుస్తున్నామని అన్నారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు ఆవశ్యకత గుర్తించి 9నెలల్లో సింగిల్‌డెస్క్ విధానంలో 62 పరిశ్రమల ఏర్పాటు ద్వారా రూ.46కోట్ల పెట్టుబడులతో 516మందికి ఉపాధి కల్పన జరిగిందన్నారు. సీతంపేట, పాచిపెంట మండలాల్లో ఇండస్ట్రీయల్ పార్కుల ఏర్పాటుకు అవకాశాలు పరిశీలన, ఫిష్ ఆంధ్రా, ఫిట్‌ఆంధ్రా, ఫిష్ హబ్‌ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో పెద్దఎత్తున మౌలిక సదుపాయాల ఏర్పాటులో భాగంగా పార్వతీపురం పట్టణాన్ని జాతీయ రహదారులతో అనుసంధానం చేసేందుకు ప్రతిపాదించామన్నారు. అలాగే కేంద, రాష్ట్ర నిధులతో రహదారుల పనులు, గ్రామ సచివాలయాలు, ఆర్‌బికెలు, వెల్‌నెస్ సెంటర్ భవనాల నిర్మాణాలు కొనసాగుతున్నాయని అన్నారు. జిల్లాను పర్యాటక నిలయంగా మార్చేందుకు వివిధ ప్రణాళికలు సిద్ధం చేశామని, దీనిలో భాగంగా సీతంపేట మ్యూజియం, ఆడారి వ్యూపాయింట్, జిఎల్‌పురం మండలంలో ఎకోటూరిజం ప్రాజెక్టు పనులు చేపట్టేందకు చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. పార్వతీపురం పట్టణంలో విద్యుత్ సమస్య పరిష్కారానికి జగన్నాధపురంలో 33కెవి సబ్‌స్టేషన్ నిర్మాణాలకు ప్రతిపాదించామని అన్నారు. యువతకు ఉపాధికల్పన కోసం స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల చేపడుతూ జిల్లాలో ఇప్పటి వరకూ 6 జాబ్‌మేళాలు నిర్వహించి వెయ్యి మందికి ప్లేస్‌మెంట్ కల్పించడం జరిగిందన్నారు. 3స్కిల్ హబ్‌ల ద్వారా 180 మందికి శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో క్రీడలకు అవకాశం కల్పనలో భాగంగా క్రీడా సంబరాలు నిర్వహణ చేపట్టామని, పాలకొండ నియోజకవర్గం వాలిబాల్‌టీం రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చి మూడో స్థానంలో నిలిచి లక్షరూపాయల నగదు బహుమతి గెలుచుకందని, పలువురు విద్యార్థులు వైఎస్ఆర్ క్రీడాపాఠశాలకు ఎంపికవ్వడం జిల్లాకు గర్వకారణమని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ఏర్పాటు ద్వారా జిల్లాలో 350 గ్రామ, వార్డు సచివాలయాలు ద్వారా 3200 మంది ఉద్యోగులు, 5600 మంది వాలంటీర్లు సేవలను ప్రజలకు అందుతున్నాయని అన్నారు. ఈ క్రమంలోనే జిల్లాలో జగనన్న శాశ్వత భూ హక్కు తప్పుల్లేని భూరికార్డులు తయారుకు రీసర్వే జరుగుతుందని, యువత ఓటరు నమోదు ప్రోత్సాహించేందుకు కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఎ.జోగారావు, జెసి ఆనంద్, ఐటిడిఎ పిఒ విష్ణుచరణ్, అడిషనల్ ఎస్పీ దిలీప్‌కుమార్, పాలకొండ సబ్‌కలెక్టర్ నూరుల్‌కమారు, డిఎస్పీ సుభాష్, దిశా డిఎస్పీ ఎస్.హర్షితతో పాటు జిల్లాలో ముఖ్య శాఖలకు చెందిన అధికార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజనుల ప్రసక్తేలేని ప్రసంగం

పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటసారిగా జరుపుకుంటున్న గణతంత్ర వేడుకల ప్రసంగంలో గిరిజనుల గురించి విస్మరించారు. గిరిజనులు అత్యధికం నివసిస్తూ పార్వతీపురం, సీతంపేట ఐటిడిఎలు కలిగిఉన్న ఈప్రాంత గిరిజనుల అభివృద్ధి గురించిగానీ, చేపట్టబోతున్న చర్యలు గురించి గాని గణతంత్ర దినోత్సవ వేదికపై చేసిన తొలి ప్రసంగంలో నామమాత్రమైనా ప్రస్తావించకపోవడం పట్ల గిరిజనులు, గిరిజన సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఏర్పడక ముందు ఐటిడిఎ కేంద్రంగా జరిగే స్వాతంత్ర్య, రిపబ్లిక్‌డే వేడుకలలో గిరిజనాభివృద్ధే ధ్యేయంగా ప్రసంగలు సాగేవి. వారి అభివృద్ధి గురించి చేపట్టిన చర్యలు, చేపట్టనున్న కార్యక్రమాలు ప్రస్తావించి వారికి ఇక భరోసా కల్పించేవారు. కానీ ఈ ఏడాది గణతంత్ర వేడుకల్లో ఐటిడిఎకు ప్రాధాన్యత లేకపోవడం, కనీసం కలెక్టర్ కూడా వాటి గురించి ప్రస్తావించకపోవడం వారి అభ్యున్నతిపై వారి చిత్తశుద్ధికి అద్దం పడుతుందని వాఖ్యానిస్తున్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు

భారత 74 రిపబ్లిక్‌డే సందర్భంగా గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో వివిధ పాఠశాల విదార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, పోలీసు శాఖకు చెందిన వివిధ బెటాలియన్ల ఆధ్వర్యంలో జరిగిన కవాతులు, జిల్లాకు చెందిన పలు శాఖలకు చెందిన శకటాల ప్రదర్శన వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పార్వతీపురం మున్సిపాలిటికీ చెందిన డివిఎంఎం ఉన్నత పాఠశాల విద్యార్థినిలు స్వాగతం నృత్యప్రదర్శన ఆహూతులను అకట్టుకోగా, సీతానగరం కెజిబివి విద్యార్థులు ఐలవ్‌యూ ఇండియా పాటకు చేసిన నృత్యరీతులు మైమరిపించగా, లంకాజోడు గిరిజన సంక్షేమ పాఠశాల విద్యార్థులు గిరిజన నృత్యం, కొమరాడ డా. బిఆర్ అంబేద్కర్ గురుకులం స్టూడెంట్స్ పిరమిడ్ ప్రదర్శన అబ్బురపరిచాయి. అలాగే వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ పథకాలను తెలియజేస్తూ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్ పాటు 198 బిఎన్, సిఆర్‌పిఎఫ్ బెటాలియన్ ఏర్పాటు చేసిన ఆయుద ప్రదర్శన విశేషంగా ఆకట్టుకోగా, కార్యక్రమంలో డిఆర్‌డిఎ, వ్యవసాయం, పోలీసు, ఆరోగ్యం, ఐసిడిఎస్, విద్యాశాఖ, జలవనరులు, సిఆర్‌పిఎఫ్ మెదలైన శాఖలు వారి శాఖల ఔన్నత్యాన్ని తెలియజేస్తూ ప్రదర్శించిన శకటాలు ఎంతగానో ఆకర్షిం చాయి. అలాగే ఆయాశాఖ సిబ్బంది నుంచి కలెక్టర్ గౌరవవందనం స్వీకరించారు.

పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

డివిఎంఎం పాఠశాల విద్యార్థుల నృత్యం

లంకజోడు విద్యార్థినులు ప్రదర్శిస్తున్న గిరిజన నృత్యం

డిఆర్‌డిఎ శకటానికి ప్రధమ బహుమతి

పార్వతీపురం మన్యజిల్లా కేంద్రంగా గురువారం జరిగిన గణతంత్రవేడుకల్లో జరిగిన శకటాల ప్రదర్శనలో డిఆర్‌డిఎ శకటానికి ప్రథమ బహుమతి రాగా, వ్యవసాయ శకటానికి ద్వితీయ బహుమతి వచ్చింది. పంచాయతీరాజ్-గ్రామీణ నీటిసరఫరా శకటానికి తృతీయ స్థానం లభించింది. ఈశాఖాధిపతులకు కలెక్టర్ నిషాంత్‌కుమార్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు.

పంచాయతీరాజ్ శాఖ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న కలెక్టర్

విద్యాశాఖ ఏర్పాటు చేసిన శకటం

డిఆర్‌డిఎ ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

సీతానగరం కెజిబివి పాఠశాల విద్యార్థులు ప్రదర్శిస్తున్న ఐలవ్ ఇండియా నృత్యం

సిపిఎం ఆధ్వర్యాన ప్రతిజ్ఞ

ప్రజాశక్తి - పాచిపెంట, రిపబ్లిక్ డే సందర్భంగా పాచిపెంట, పెద్దవలసలో సిఐటియు నాయకులు చింత పోలి రాజు, కోరాడ ఈశ్వరరావు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు వై.అశ్విని, వై.అరుణ, జి.శ్రీరాం, రైతు, భవన నిర్మాణ కార్మిక సంఘాల నాయకులు పల్లె రామారావు, కర్రి రాము భారత రాజ్యాంగ ప్రవేశిక ప్రమాణ పత్రాన్ని ప్రతిజ్ఞ చేశారు. మన రాజ్యాంగ పరిరక్షణకు శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించు కుంటున్నామని, మతసామరస్యాన్ని పాటిద్దా మని, రాజ్యాంగ హక్కులను కాపాడు కుందా మని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం, రక్షించుకుందామని ప్రతిజ్ఞ చేశారు.

బలిజిపేట : మండలంలోని పెదపెంకిలో అరుణోదయ యూత్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిపారు. గ్రామపెద్దలు గుల్లిపల్లి అప్పలనాయుడు మాస్టారు పతాకవిష్కరణ చేశారు. సర్పంచ్ పాపారావు, నేతాజీ గ్రంథాలయం వ్యస్థాపకులు ఈర్ల సంజీవనాయుడు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.మన్మధరావు, డి.సీతారాం అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాల్లు అర్పించారు. అనంతరం జరిగిన సభలో గణతంత్ర దినోత్సవ విశిష్ట త ను తెలిపారు. కార్యక్రమంలో అరుణోదయ యువత తామరపల్లి జాను, పి.శంకర్, జీవరత్నం, వెలగడ రాము, గుంప అరుణోదయ యువత పాల్గొన్నారు కార్యక్రమం చేసిన యువతను పెద్ద లు అభిందించారు

బలిజిపేటలో అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

ఒకే బైక్‌పై ఐదుగురు?

ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు ?

గుమ్మలక్ష్మీపురం :బైకుపై ఇద్దరికి మించి ప్రయాణించరాదని పోలీసులు ఎన్ని హెచ్చరికలు చేస్తున్నా యువతలో మార్పు రావడం లేదు. బైక్‌పై ముగ్గురు ప్రయాణిస్తేనే పోలీసులు జరిమానా విధిస్తున్నారు. అటువంటిది ఒకే బైక్‌పై ఐదుగురు ప్రయాణిస్తే జరగరాని ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు? గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో బుధవారం రాత్రి ఒకే బైకుపై ఐదుగురు యువకులు షికారులు కొడుతూ ఎల్విన్ పేట ఎస్ఐ షణ్ముఖరావు కంటపడ్డారు. ఈ ఐదుగురు యువకులను పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి ఐదు గంటల పాటు ఉంచి రూ.2000 జరిమానా విధించారు. ఎవరైనా బైకుపై ఇద్దరు కంటే ఎక్కువ మంది ప్రయాణం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బైక్‌పై ప్రమాదకరంగా ప్రయాణం చేస్తే జరగరాని ప్రమాదం ఏమైనా జరిగితే తల్లిదండ్రులకు పుత్ర శోకం కలుగుతుందని అన్నారు. 18 ఏళ్ల లోపు యువకులకు, లైసెన్స్ లేని వారికి బైకులు ఇస్తే అటువంటి వారిపై ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఒకే బైక్‌పై ప్రయాణిస్తున్న యువకులు

పంటల మద్దతు ధరకు

చట్టబద్ధత కల్పించాలి

రైతుసంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యాన ట్రాక్టర్ల ర్యాలీ

ప్రదర్శనలో పాల్గొన్న రైతుసంఘాల సమన్వయ కమిటీ నాయకులు

ప్రజాశక్తి-బొబ్బిలి

రైతులు పండించే పంటలకు మద్దతు ధర కల్పించేందుకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేసి, చట్టబద్ధత కల్పించాలని రైతు సంఘాల సమన్వయ కమిటీ డిమాండ్ చేసింది. ఢిల్లీ పోరాటంలో రైతు సంఘాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ బొబ్బిలి పట్టణంలో రైతు సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ మాట్లాడుతూ ఢిల్లీ పోరాటంలో పంటల మద్దతుధరకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్రప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పంటలకు స్వామినాథన్ కమిషన్ సూచన మేరకు సి2+50 ప్రకారం మద్దతు ధరల గ్యారంటీ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, కౌలు రైతుల రుణాలను రద్దు చేయాలన్నారు. విద్యుత్తు చట్ట సవరణ బిల్లుతో ప్రజలు, రైతులకు తీవ్ర నష్టమని, బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమగ్ర పంటల బీమా పథకం అమలు చేయాలన్నారు. ఉద్యమ సందర్భంగా రైతులు, రైతు సంఘం నేతలపై పెట్టిన అక్రమ కేసులను రద్దు చేయాలని కోరారు. రైతులకు పెన్షన్ రూ.5 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయకపోతే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వేణుగోపాల స్వామి ఆలయ జంక్షన్ వద్ద ట్రాక్టర్ల ర్యాలీ ప్రారంభించి రెండు కోటల మధ్య నుంచి ఎన్‌టిఆర్ బొమ్మ, గాంధీబొమ్మ, రైల్వే జంక్షన్ మీదుగా ఆర్‌టిసి కాంప్లెక్స్ వరకు ర్యాలీ చేశారు. ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.గోపాలం, బి.రాంబాబు, రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు వేమిరెడ్డి లక్ష్మునాయుడు, తెలుగు రైతు సంఘం నాయకులు కె.అప్పలనాయుడు, రైతు కూలీ సంఘం, రైతు సంఘం, కాంగ్రెస్, సిపిఐ నాయకులు ముత్యాలు, శ్రీను, త్రినాథ, తిరుపతి, మువ్వల శ్రీనివాసరావు, ఒమ్మి రమణ, ఎం.శ్రీనివాస్, సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు, కళాసీ సంఘం అధ్యక్షులు బి.అప్పలస్వామి, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు సురేష్, వాసు, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో ట్రాక్టర్ల ర్యాలీ

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

సీతంపేట : గణతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకుని గురువారం మండలంలోని తాలాడ పంచాయతీ వెంకటగూడలో ఆదివాసీ ఏకలవ్య కళా, క్రీడాకారుల సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన అంతర్ జిల్లాల వాలీబాల్ టోర్నమెంట్‌ను నారీశక్తి అవార్డు గ్రహీత, టిడిపి నాయకులు పడాల భూదేవి ప్రారంభించారు. ఉమ్మడి విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుంచి 30 టీమ్‌లు పాల్గొనగా తొలిరోజు పాలకొండ మండలం హరిపురం టీమ్‌తో సీతంపేట మండలం కుసిమి టీమ్ తలబడింది. దీనికి ముందు భూదేవి టాస్‌ను వేసి తొలి బంతిని ఏగరవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో యువత రాణించాలని కోరారు. క్రీడలతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. టోర్నమెంటులలో పాల్గోవడం ద్వారా పోటీతత్వం అలవాటు పడుతుందన్నారు. ఇలాంటి టోర్నీల ద్వారా మట్టిలోని మాణిఖ్యాలు వెలుగులోకి వస్తాయన్నారు. గొప్ప గొప్ప క్రీడాకారుల స్ఫూర్తితో ఉన్నత శిఖరాలకు అదరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఏకలవ్య కళా క్రీడాకారుల సేవా సమితి అధ్యక్షుడు చల్ల లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు గేదెల పట్నాయక్, కార్యదర్శి సవర నాగరాజు, సభ్యులు మోహనరావు, నాగేశ్వరరావు, జాన్ పాస్టర్, శరత్ కుమార్, మహేష్ మాజీ ఎంపిపిలు యస్ మాలయ్య, యస్ కుంపి, మాజీ సర్పంచ్‌లు కె. విశ్వనాథం, గంగయ్య తదితరులు పాల్గొన్నారు

కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకుంటున్న అధికారులు (కుడి వైపు నుంచి) పాలకొండ సబ్‌కలెక్టర్ నూరల్‌కమర్, సిపిఒ వీర్రాజు, డిఇఒ రమణ, డిఎంహెచ్‌ఒ జగన్నాధరావు, డ్వామాపీ డీ రామచంద్రరావు, డిఎస్‌పి హర్షిత, పార్వతీపురం, సాలూరు మున్సిపల్ కమిషనర్లు రామప్పలనాయుడు, శంకరరావు

(ఎడమ నుంచి) డిపిఆర్‌ఒ రమేష్, ఎల్విన్‌పేట సిఐ సత్యనారాయణ, గుమ్మలక్ష్మీపురం, పాచిపెంట తహశీల్దార్లు రాములమ్మ, రాజశేఖర్, పార్వతీపురం మున్సిపల్ జెఎఒ అశోక్‌కుమార్, ఆర్‌ఐ వినయ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ కిరణ్, కురుపాం, జియ్యమ్మవలస ఎఇలు శ్రీనివాసరావు, గౌరీశంకర్, పెదంకలాం వైద్యాధికారి రాధాకాంతి

ఉత్తమ అధికారులకు ప్రశాంసా పత్రాలు

పార్వతీపురం జిసిసి మేనేజర్ మహేంద్ర

ప్రజాశక్తి-పార్వతీపురంరూరల్

పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం, జూనియర్ కళాశాల మైదానంలో గురువారం భారత గణతంత్ర వేడుకల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు కలెక్టర్ నిషాంత్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందచేశారు. ప్రసంశా పత్రాలు అందుకున్న జిల్లా అధికారుల్లో నూరుల్‌కమర్ (సబ్‌కలెక్టర్ పాలకొండ), ఎస్‌ఆర్ హర్షిత (జిల్లా దిశా మహిళా పోలీస్ డిఎస్పీ), పి.వీర్రాజు (జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారి), ఎల్.రమేష్ (డిపిఆర్‌ఒ), ఎస్‌డివి రమణ (డిఇఒ), బి.జగన్నాధరావు (డిఎంహెచ్‌ఒ), ఎం.రాధాకాంత్ (మెడికల్ అధికారి, పెదంకలాం), ఉరిటి సాయికుమార్ (జిల్లా స్కిల్‌డెవలప‌మెంట్ అధికారి), కె.రామచంద్రరావు (డ్వామా పిడి), ఎం.దేవుళ్లనాయక్ (జిల్లా ఎపిఎస్పీఎస్సీ) పి.రఘురాం (జిల్లా హౌసింగ్ అధికారి), ఎ.మన్మధరావు (జిల్లా ట్రెజరీ అధికారి), ఎంపిడిఒ షేక్‌మహ్మద్ అకిబ్‌జావేద్, డోకిశిల వైద్యాధికారి ఎం.నవీన్‌కుమార్, తహశీల్దార్ కార్యాలయ ఆర్‌ఐ వి.రామకృష్ణ, డెప్యూటి తహశీల్దార్ టివి రమణ, ఇరిగేషన్ ఎఇ బి.తిరుపతిరావు, ఉండగా, జిసిసి డివిజనల్ మేనేజర్ వి.మహేంద్రకుమార్, పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ జె.రామప్పల నాయుడు, జెఎఒ టి.అశోక్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ జి.వినయ్‌కుమార్ ఉన్నారు.

కురుపాం : ఉత్తమ మండల అధికారిగా స్థానిక ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ జి.గౌరీశంకర్ కలెక్టర్ నిశాంత్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు డిఇ నాగేశ్వరరావు, డివిజన్ పరిధిలోని ఎఇలు గౌరీశంకర్‌ను అభినందించారు. అలాగే కురుపాం సచివాలయం 1 సర్వేర్ అద్దేపల్లి కార్తీక్, బియ్యాల వలస సచివాలయ వీఆర్వో ఎస్. రవికుమార్, కెవికె శాస్త్రవేత్త స్రవంతి ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

పాచిపెంట : మండలంలో ఉత్తమ సేవలందిస్తున్న స్థానిక తహశీల్దార్ ఆర్.రాజశేఖర్‌కు ఉత్తమ అధికారిగా అవార్డు పొందారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. అవార్డు రావడం పట్ల పలు శాఖల అధికారులు, నాయకులు, రెవెన్యూ సిబ్బంది అభినందనలు తెలిపారు.

సాలూరు: మున్సిపల్ కమిషనర్ హెచ్ శంకరరావు ఉత్తమ అధికారి అవార్డును కలెక్టర్ నుంచి అందుకున్నారు. ఆయనకు అవార్డు లభించడం పట్ల మున్సిపల్ ఉద్యోగులు, వివిధ విభాగాల అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ఆర్‌ఐ అహమ్మద్, జూనియర్ అకౌంటెంట్ రామ్ గోపాల్,మెప్మా సిఎంఎం ఎ.పుష్ప, ఇంఛార్జి డిఇ సూరి నాయుడు, మేనేజర్ రాఘవాచార్యులు, టిపిఒ రామకృష్ణ హర్షం వ్యక్తంచేశారు.

బలిజిపేట : స్థానిక ఎస్‌ఐ ఎన్.ప్రశాంత్ కుమార్ ప్రశంసాపత్రాన్ని కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఇదే స్టేషన్ నుంచి కానిస్టేబుల్ కామేష్ కూడా మెరిట్ సర్టిఫికెట్ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు రావడం ఆనందంగా ఉందని తెలిపారు.

జియ్యమ్మవలస : మండల విద్యుత్‌శాఖ ఎఇ ఎఇ బి.శ్రీనివాసరావు ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. శ్రీనివాసరావుకి అవార్డు రావడం పట్ల విద్యుత్ శాఖ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

సీతానగరం: మండలంలోని పెద అంకలాం పిహెచ్‌సి వైద్యాధికారిగా పనిచేస్తున్న ఎం.రాధా కాంతి ఉత్తమ వైద్యాధికారిగా ఎంపికయ్యారు. ఆమెకు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు, ప్రశంస పత్రం అందుకున్నారు.

గుమ్మలక్ష్మీపురం: స్థానిక తహశీల్దార్ రాములమ్మ, ఎల్విన్ పేట సిఐ సత్యనారాయణ, భద్రగిరి ఐసిడిఎస్ ఇంచార్జి సిడిపిఒ ఈశ్వరమ్మ, ఐసిడిఎస్ సీనియర్ అసిస్టెంట్ వినోద్ కుమార్, విఆర్‌ఒ బోడమ్మ, గుమ్మలక్ష్మీపురం సచివాలయ సర్వేయర్ తేజేశ్వరి ఉత్తమ అధికారులుగా కలెక్టర్ చేతులు మీదుగా అవార్డులు, ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

భారత గణతంత్ర 74 వేడుకలు పార్వతీపురం మన్యం జిల్లాలో ఘనంగా జరిగాయి. ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, పాఠశాలల వద్ద, ప్రయివేట్ పాఠశాలల వద్ద మువ్వెన్న జెండాను ఎగురవేశారు.

సీతంపేట : స్థానిక ఐటిడిఎ వద్ద పిఒ బి.నవ్య జెండా జాతీయ ఆవిష్కరించారు. అనంతరం ఐటిడిఎ అభివృద్ధి నివేదిక చదివి వినిపించారు. గణతంత్ర వేడుకల గురించి తెలియజేశారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ కె.గీతాంజలి, రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ నరసింహామూర్తి జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జీవనజ్యోతి జెండా ఆవిష్కరించారు. సీతంపేట పోలీస్ స్టేషన్లో ఎస్సై నీలకంఠరావు, జిసిసి కార్యాలయం వద్ద డిఎం సంధ్యారాణి, పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి సుదర్శన్ రావు జెండా ఆవిష్కరించారు. స్థానిక ఐటిఐలో ప్రిన్సిపల్ టీవీ గిరి జెండా ఆవిష్కరించారు. సామరెల్లి బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరిక బాస్కర రావు పెద్దూరు ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం ప్రసాద్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు నెల్లి సత్యం నాయుడు, భారతి ఇంటర్నేషనల్ స్కూల్లో కరస్పాండెంట్ ఎస్‌పి పెంటయ్య, ప్రిన్సిపల్ నవీన్ జెండా ఆస్కరించారు.

పార్వతీపురం టౌన్ : స్థానిక మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భారతదేశ సార్వమాధికారాన్ని గౌరవిస్తూ ముందుకు సాగాలన్నారు. అనంతరం మున్సిపల్ అధికారులు అభివృద్ధి వేదికను చదివి వినిపించారు. అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరితో పాటు పలువురు పాలకవర్గ కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ కార్యాలయంలో ఉన్న పలు విభాగాల అధికారులు సిబ్బంది హాజరయ్యారు.

వైసిపి కార్యాలయంలో...

స్థానిక వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహాత్మా గాంధీజీ, నెహ్రూ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి, అడుగుజాడల్లో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్ ఇందుపూరు గున్నేశ్వరరావు, జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, ఎంపిపి మజ్జి శోభారాణి, వైస్ ఎంపిపి సిద్ధ జగన్నాధ రావు, పార్టీ మండల అధ్యక్షులు బొమ్మి రమేష్, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, పట్టణ, మండల సచివాలయం జేసిఎస్ కన్వీనర్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కురుపాం : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కోర్టు వద్ద జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఇ. ఆంజనేయులు జెండాను ఆవిష్కరించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ, రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్, ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయం డిఇ కె. నాగేశ్వరరావు, అమత సరోవర చెరువు వద్ద ఎంపిడిఒ వివి శివరామప్ప, పలు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, పలు కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ బావాజీ, ఎపిఎం కిషోర్, ఎంఇఒ ఎన్.సత్యనారాయణ పాల్గొన్నారు.

వీరఘట్టం : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఇన్చార్జి తహశీల్దార్ చందక సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి డి.వెంకటరమణ నాయుడు, మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పి.గౌరమ్మ, పోలీస్ స్టేషన్లో ఎఎస్‌ఐ కృష్ణంనాయుడు, పిహెచ్‌సి వద్ద వైద్యాధికారులు జి.ప్రదీప్ కుమార్, పి.ఉమామహేశ్వరి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సిహెచ్ సుధాకర్‌రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పైల శంకర్రావు, గాయత్రి జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్.లోకేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండలంలోని జిల్లా పరిషత్తు, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.

మక్కువ : స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి మర్రి పారమ్మ జెండా వందన చేశారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ సూర్యనారాయణ, మండల పరిషత్ కార్యాలయం వద్ద దేవకుమార్ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మావుడి రంగనాయుడు, అధికారులు పాల్గొన్నారు.

సాలూరు : భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణం, మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. రెవెన్యూ కార్యాలయంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ హెచ్.శంకరరావు, టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఐ సిహెచ్.శ్రీనివాసరావు జెండా ఎగురవేశారు. పట్టణంలోని శ్రీ వెంకట విద్యాగిరి పాఠశాలలో కరస్పాండెంట్ కోడూరు సాయి శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించిన అనంతరం విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యత గురించి వివరించారు.

సాలూరు రూరల్ : స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ గొల్లపల్లి పార్వతి, ఎఎంసి కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ దండి అనంత కుమారి జాతీయ జెండాను ఎగురవేశారు.

పాలకొండ : గంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం పలుచోట్ల జెండా వందనాలు ఘనంగా జరిగాయి. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, స్థానిక మున్సిప్ మెజిస్ట్రేట్ కోర్టులో జడ్జి విజయభాస్కర్, పోలీస్ స్టేషన్‌లో డిఎస్‌పి జివి కృష్ణారావు, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సోమేశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ డొంక త్రినాధులు, నగర పంచాయతీ కార్యాలయంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ యందవ రాధాకుమారి, ఫారెస్టు రేంజ్ కార్యాలయంలో ఫారెస్టు రేంజ్ అధికారి ఎస్.తవిటినాయుడు, ఎస్‌ఇబి కార్యాలయంలో ఎస్‌ఇబి ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, కృషి విజ్ఞాన కేంద్రంలో నగర పంచాయతీ మాజీ కౌన్సిలర్ పల్లా కొండలరావు జెండా ఆవిష్కరించగా, రెల్లివీధిలో వార్డు కౌన్సిలర్ ప్రతినిధి ఆకుల కుమార్ జెండాను ఎగురవేసి అంబేద్కర్‌కు నివాళ్లర్పించారు.

గుమ్మలక్ష్మీపురం : మండలంలోని 27 పంచాయతీల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చింతలగూడ ఎయిడెడ్ పాఠశాలలో మేనేజర్ బేతా కృష్ణమూర్తి నాయుడు, మూలిగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం సామల సింహాచలం జెండాను ఆవిష్కరించారు. కేదారిపురం, తాడికొండ, కొత్తగూడ, పి.ఆమిటి, దుడ్డుఖల్లు, రేగిడి గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్‌పేట ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో మువ్వల జెండాను ఆవిష్కరించారు.

పార్వతీపురంరూరల్ : మండలంలో భారతగణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ అకిబ్‌జావేద్, తహశీల్దారు కె.శివన్నారాయణ తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. మండంలోని పెదబొండపల్లి, ఎమ్మార్‌నగరం, నర్సిపురం, ములగ, కెజిబివి, జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఆయా ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరించారు. చినబొండపల్లి, నర్సిపురం ఎమ్మార్‌నగరం, పులిగుమ్మి, అడ్డాపుశిల సచివాలయాల్లో జరిగిన కార్యక్రమాలకు ఆయా సర్పంచ్‌లు గండి శంకరరావు, వంగపండు త్రినాధనాయుడు, బేత బాలకుమారి, రామోలు రామకృష్ణ తదితరులు హాజరయ్యారు.

బలిజిపేట : ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల మండల స్థాయి అధికారులు జెండా ఆవిష్కరణ నిర్వహించే గణతంత్ర దినోత్సవ గొప్పతనాన్ని వివరించారు. కార్యక్రమంలో ఆయా శాఖల సిబ్బంది పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపిపి బి. రమణమ్మ, ఎంపిడిఒ బి. కృష్ణమహేష్‌రెడ్డి, పిహెచ్‌సి వల్ల వైద్యాధికారి కె.శిరీష జెండా ఆవిష్కరించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు గ్రామ సచివాలయాల వద్ద జెండాని ఎగరవేసి గణతంత్ర వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు కె.ఎస్ గౌరీ కిరణం, బి. కుసుమ, సూర్యనారాయణ, వైసిపి నాయకులు బి. శ్రీరాములు నాయుడు, టి. వెంకట అప్పలనాయుడు, జెడ్‌పిటిసి ఎం. బాబ్జి, యోగి రెడ్డి శ్రీనివాసరావు, బి. ముకుందరావు పాల్గొన్నారు.

జియ్యమ్మవలస: స్థానిక తహశీల్దార్, మండల పరిషత్తు కార్యాలయం, పోలీసు స్టేషన్, సచివాలయాల, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెదమేరంగి సచివాలయంలో నిర్వహించిన వేడుకల్లో అఖిల ప్రజా కళాకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రౌతు వాసుదేవరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాయిపల్లి అనురాధ, వైస్ సర్పంచ్ మరణాన సంతోషి, వాన నారాయణరావు, రాయపల్లి మహేష్, మరదాన కిషోర్, నరాల షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

కొమరాడ : రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ రాధాకృష్ణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ అప్పారావు, పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ జగదీష్ నాయుడు జెండా ఎగురువేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్యామల, జెడ్‌పిటిసి ద్వారపూడి లక్ష్మి, వైస్ ఎంపిపి శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు. బాలయోగి గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ రజిని, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు జెండా ఎగురవేశారు. ఎపిఒ బాలకృష్ణ ఆధ్వర్యంలో పూర్ణ పాడు, విక్రంపురం అమృత్ సరోవర్ చెరువుల వద్ద జాతీయ జెండా ఎగరవేశారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎంపిపి బి. ప్రమీల, జెడ్ వైస్ చైర్మన్ కె.సింహాచలం చేతుల మీదుగా ఆవిష్కరించారు.

భామిని: ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి తోట సింహాచలం జెండా ఎగురవేశారు. భామిని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రఘు పాత్రుని శివకుమార్ జెండా ఎగురవేయగా విద్యార్థులు చేసిన మార్చ ఫాస్ట్, పిరిమిడ్ ఆకృతి నిర్మాణాలు, నృత్యాలు, పాటలు అలరించాయి. నూతనంగా వివాహం చేసుకోబోతున్న వదూ వరులు శివ, సాధిక ఘనతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక కెజిబివి పాఠశాలలో ఎస్‌ఒ బి. శారద, నులకజోడు సచివాలయంలో సర్పంచ్, కొత్తూరు ప్రసాద్‌రావు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జి. కృష్ణారావు, నాయకులు లోపింటి రాజేష్, ఆదర్శ పాఠశాల చైర్మన్ నిమ్మల కుమారి, పిఎసిఎస్ అధ్యక్షులు గెల్లంకి రమేష్ తదితరలు పాల్గొన్నారు.

పార్వతీపురం: జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే జోగారావు, తదితరులు

బామిని: విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు

పాచిపెంట: జెండా వందనం చేస్తున్న సబ్ కలెక్టర్ నూరుల్ కమర్

సీతంపేట: జెండా వందనం చేస్తున్న ఐటిడిఎ పిఒ బి. నవ్య

కురుపాం: జెండా వందనం చేస్తున్న జడ్జి ఇ. ఆంజనేయులు

ఘనంగా వసంత పంచమి

కురుపాం: స్థానిక మాతా భగవతీ దేవీ గాయత్రీ శక్తి పీఠంలో వంసత పంచమి సందర్భంగా గురువారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి పంచకుండీల గాయత్రీ యజ్ఞాన్ని నిర్వహించారు. పలువురు చిన్నారులకు అన్నప్రాసనలు, అక్షరా భ్యాసాలు, గాయత్రీ ఆరాధకులకు గాయత్రీ దీక్షలు చేయించారు. కురుపాం చుట్టు పక్కల గ్రామాల నుండి వందల సంఖ్యలో గాయత్రీ ఆరాధకులు వసంత పంచమి వేడుకలలో భాగం పంచుకున్నారు. 800 భక్తులకు అన్న ప్రసాదాలను సమకూర్చారు. స్థానిక పరివార్ ఆదినారాయణ, శంకర్రావు, సత్యన్నారాయణ, సావిత్రమ్మ, మహేష్, వాసుదేవరావు, వెంకట రమణల ఆధ్వర్యంలో కార్యక్రమం జయప్రదంగా నిర్వహించారు.

పార్వతీపురం టౌన్ : రథసప్తమని పురస్కరించుకొని స్థానిక సూర్యపీఠంలో ఆశేష శేముషి నిధి బ్రహ్మశ్రీ వేమకోటి నరహరి శాస్త్రి ఆధ్వర్యంలో గురువారం వైభవంగా మాగహేలా, సూర్య వైభవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. తొలుత విఘ్నే శ్వర పూజ, పుణ్యాహావాచనం, పరిష త్, రక్ష సూత్రధారణ, పంచగవ్య ప్రాశన, అఖండ దీపారాధన, యోగిని క్షేత్ర పాలక, వాస్తు నవగ్రహ మండలార్చనలు, సర్వతోచద్ర మండల, సకల దేవతా మంత్ర హోమాలు, మిత్ర, రవి, సూర్య, భాను, ఖగ, పూష, హిరణ్యగర్భ, మారిచి, ఆదిత్య, సవిత్రు, ఆర్క, భాస్కరులకు ప్రత్యేక అర్చనలు చేశారు. సూర్యో పనిషత్, సప్తార్య, నివార్య, ద్వాదశార్య, ఆదిత్య హృదయ పారాయణలు, త్రుచ, శౌర్య, అరుణ, పారాయణులు, పంచసూక్త, పంచోపనిషత్, పారాయణులు చేశారు. ఇందులో భాగంగా సౌర యజ్ఞశాలలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యా సాలు నిర్వహించి జ్ఞాన సరస్వతీ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మాలకు వేమకోటి వివేకానంద, జె ఎస్.శర్మ, టిఆర్.శర్మ, ఎ. అన్నపూర్ణే శ్వర శర్మ, డి.ఉమాశర్మ వైదిక సహకారాలు అందించారు.

మెకానిజంపై శిక్షణ

కురుపాం : గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ద్విచక్ర వాహనం మెకానిజంపై 30 రోజులు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని యూనియన్ బ్యాంక్ గ్రామీణ ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ కల్లూరి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎచ్చర్లలో శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణకు కావలసిన యువత పదో తరగతి చదివి, రేషన్ కార్డు, 19 నుండి 45 సంవత్సరాలు లోపు వారు అర్హులని వారికి ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. సందేహాలు ఏమైనా ఉంటే 7993340407, 9553410809 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు

ప్రత్యేక పూజలు

సీతానగరం : మండలంలోని నిడగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సరస్వతి విగ్రహానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరడాన శివుని నాయుడు స్కూల్ కమిటీ చైర్మన్ వెన్నెల చిన్నం నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ

పాలకొండ రూరల్ : మండలంలోని భాసూరులో గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని సబ్ కలెక్టర్ నూరుల్‌కమర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ పాత్ర దేశప్రజలు మర్చిపోలేనిదన్నారు. ఆయన స్ఫూర్తిని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పెంటారావు, సిద్ధార్థ, కల్లేపల్లి రాంగోపాల్, కంఠ వేణు, ఎన్ని రాజు, యజ్జల గురుమూర్తి, యామల సతీష్, బత్తిన మోహన్, గురుబిల్లి రవికుమార్, సర్పంచ్ ప్రతినిధి గురుబిల్లి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పుట్టూరులో గడపగడపకు...

పార్వతీపురంరూరల్ : మండలంలోని పుట్టూరు సచివాలయం పరిధిలో రెండోరోజు గురువారం స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగింది. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు వారు ప్రభుత్వం నుంచి పొందిన లబ్దివివరాలు తెలియజేసే కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి బలగ రేవతమ్మ, ఎంపిపి మజ్జి శోభారాణి, ఎఎంసి చైర్మన్ ఎం.భాగ్యలక్ష్మి, స్థానిక సర్పంచ్ సతీష్‌కుమార్, ఎంపిటిసి వై.లక్ష్మి నాయకులు బొమ్మిరమేష్, బి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పాలకొండ : పాలకొండ 132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న నవగాం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఇఇ టి.జి.కె.మూర్తి తెలిపారు. పాలకొండ, వీరఘట్టం, పరిధిలో 11కేవీ విద్యుత్ లైన్ల నిర్వహణ పనులు చేపడుతున్న కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నట్టు చెప్పారు.

దేవానంద్‌కు సన్మానం

గుమ్మలక్ష్మీపురం : ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల పట్ల సేవా గుణం కలిగి ఉండడం గర్వకారణమని మండలంలోని మండ సర్పంచ్ బిడ్డిక హైమావతి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా దిగువమండ గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో కళానిధి అవార్డ్ గ్రహీత, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాలక దేవానంద్ సేవలు కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయులు సుబ్బారావు, విద్యా సంక్షేమ సహాయకులు రాము, డిజిటల్ అసిస్టెంట్ (ఇంచార్జ్ సెక్రటరీ) గంగారావు, ఇతర సచివాలయ సిబ్బంది,స్కూల్ తల్లిదండ్రుల కమీటీ చైర్మన్, వార్డ్ మెంబెర్స్, గృహ సారథులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీదేవి విగ్రహం ఆవిష్కరణ

ప్రజాశక్తి- పాలకొండ రూరల్

మండలంలోని ఎల్‌ఎల్‌పురం మండల పరిషత్ పాఠశాలలో గురువారం సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ద్వారపూడి కుమార్ మాట్లాడుతూ గ్రామస్తులందరి సహకారంతో విగ్రహం నెలకొల్పామన్నారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జయప్రదం, గ్రామస్తులు గురుబిల్లి అప్పలనాయుడు, వారాడ శశిధర్, ఉపాధ్యాయులు సురేష్, ఝాన్సీ పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరణ

సాలూరు: భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలోని 24వార్డు సచివాలయం ఆవరణలో కౌన్సిలర్ బి.విజయలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. సచివాలయం కన్వీనర్ బి.బాలకృష్ణ డిప్యూటీ సిఎం రాజన్నదొర ఫొటో వున్న కేలండర్‌ని ఆవిష్కరించారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం డిప్యూటీ సిఎం రాజన్నదొర అహర్నిశలు కృషి చేస్తున్నారని కౌన్సిలర్ బి.విజయలక్ష్మి, కన్వీనర్ బాలకృష్ణ తెలిపారు.

రహదారి పనుల పరిశీలన

సీతానగరం : మండలంలోని రేపటి వలస రహదారి నిర్మాణ పనులను ఎమ్మెల్యే అలజంగి జోగారావు గురువారం పరిశీలించారు. ఇంతవరకు కనీస రోడ్డు మార్గానికి నోచుకోని రేపటివలస గ్రామానికి రహదారి నిర్మించడంతో గ్రామస్తులు, యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేపటివలస గ్రామస్తులు రోడ్డు సమస్యను తన దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి నిధులు మంజూరు చేశామన్నారు. పనుల్లో నాణ్యతకు కొదవ ఉండకూడదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టి రాజు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పోల ఈశ్వర నారాయణ, వైసిపి నాయకులు మన్మధరావు, వి గురుర్రాజు పాల్గొన్నారు.